18 వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
బుధవారం 9 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# ముఖ్యమంత్రిని కలిసిన సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మంగళ వారం నాడు విజయవాడలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి పలు అంశాలపై చర్చించారు.

## ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే

# ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

-మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సు సర్వీసులు

-రాబోయే నాలుగు సంవత్సరాలలో 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి

-రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని శివాలయం సెంటర్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 12 నూతన ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ యొక్క ముఖ్య ఉద్దేశమని రాబోయే రోజులలో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని నూతన బస్సులు ప్రారంభించడం జరుగుతుం దన్నారు. ప్రస్తుతం ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 3సూపర్ డీలక్స్ లు,

మిగతా 2లో

# అట్టహాసంగా బ్రిలియంట్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

- అవరోధాలను అధిగమిస్తే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించవచ్చు

- పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి వెల్లడి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లి నందు గల బ్రిలియంట్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ (25వ వార్షికోత్సవం) వేడుకలు రింగ్ రోడ్డులోని శ్రీచౌడేశ్వరి కళ్యాణ మండపం నందు అట్టహాసంగా జరిగాయి.పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినీల ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్నంటాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదల, ఏకాగ్రతతో చదవాలని,తద్వారా మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అనే పదాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.జన్మనిచ్చి పోషించిన తల్లిదండ్రులను, విద్యాబు ద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని హితవు పలికారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను చక్కగా అవగాహన చేసుకోవా లని, అదేవిధంగా సామాజిక స్పృహ,దేశభక్తిని

మిగతా 2లో







# సింహ వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులు వీరవిహారం

-మంగళ వాయిద్యాల, వేదమంత్రాల, చెక్కభజనల, కోలాటాల నడుమ గ్రామోత్సవం

-అధిక సంఖ్యలో గ్రామోత్సవానికి భక్తులు హాజరు



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు మంగళవారం రాత్రి టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ సింహ వాహనంపై జగదభి రాముని గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను నూతన వస్త్రాలతో, పలు రకాలైన కనక భూషణ పుష్పతరువులతో అత్యంత శోభాయమానంగా అలంకరించి సింహ వాహనంపై ఆసీనులను గావించారు. చెక్కభజనల కోలాటాల మంగళ వాయిద్యాల నడుమ ఏకశిలానగరం పురవీధుల గుండా గ్రామోత్సవం ఆడంబరంగా నిర్వహించారు. సతీ సోదర సమేతుడైన శ్రీ కోదండరామస్వామి సింహ వాహనంపై ఆసీనులై భక్తజన బృందానికి దర్శన భాగ్యం కల్పించారు. యధాశక్తిగా పుర ప్రజలు పూజ వస్తువులు సమర్పించి స్వామి కటాక్షాలకు నోచుకున్నారు. ఈ గ్రామోత్సవంలో

మిగతా 2లో

# ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

-ప్రభుత్వ భూముల చదునకు యత్నం

-అడ్డుకున్న దళితులు, రెవెన్యూ అధికారులు,,,

-ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్:** నిబంధనలకు వ్యతిరేకంగా ఓబులవారిపల్లి మండలంలో భూముల ఆక్రమణకు ప్రయత్నించిన కొందరు ప్రయత్నాలను రెవెన్యూ అధికారులు, దళితులు అడ్డుకున్నారు. ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 2202లో మంగళవారం ఉదయం కొంతమంది భూమిని చదివించేందుకు జెసిబిలతో పనులు చేస్తుండగా, చిన్నంపల్లి కి చెందిన దళితులు అడ్డుకోవడం వెంటనే రెవిన్యూ అధికారులు రంగంలోకి దిగి అక్కడ ఎటువంటి పనులు జరగకుండా సంబంధిత వారిని తాహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి హెచ్చరించడంతో ప్రస్తుతానికి సర్వే నెంబర్ లో ఆగిపోయాయి. అయితే అసలు ఈ సర్వే నంబర్లు జరిగిన రెవిన్యూ మాయను ఒకసారి పరిశీలిస్తే, గతంలో ఉన్న అధికారులు ఈ సర్వే

మిగతా 2లో






# ఆశా సమావేశం నందు పాల్గొన్న జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** ఈరోజు అన్నమయ్య జిల్లా మలేరియా నివారణ అధికారి రామచంద్ర రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ జయరామయ్య మరియు శ్రీనివాసులు రెడ్డి సార్ %ు%. సుండుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ను సందర్శించి ఆశ సమావేశం నందు పాల్గొన్నారు, కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగు, ఫైలేరియా చిక్కెన్ గునియా, మెదడువాపు జ్వరాలు రాకుండా ఫ్రైడే, డ్రైడే సర్వే, వేక్టార్ కంట్రోల్ యాప్‌ల ద్వారా మురికి నీటి కాలువలు, మురికి గుంటలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండుటకు తగు చర్యలు తీసికోవలసినదిగా సూచనలు యిచ్చారు.సమావేశము నందు వైద్యాధికారి డాక్టర్ . ఫర్హా ఖానం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు హాజరు అయ్యారు.

# ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న జునైద్ అక్బరీ

## - ఘనస్వాగతం పలికిన టిడిపి నాయకులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : మండలంలోని పొన్నిటిపాళ్యం పంచాయతీ,రామిరెడ్డిగారి పల్లి నందు వెలసిన ముత్యాలమ్మ తల్లిని మంగళవారం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు,యువనాయకుడు జునైద్ అక్బరీ దర్శించుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక టిడిపి నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికి అమ్మవారిని దర్శన భాగ్యం కల్పించి,పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జునైద్ అక్బరీ అమ్మవారి ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని కితాబునిచ్చారు. నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి,నూతన ఆలయాల నిర్మాణం కొరకు ఎమ్మెల్యే ప్రత్యేకచొరవ చూపుతున్నారని కొనియాడారు. ముత్యా లమ్మ తల్లిని కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెసిబి వేణు,చెంద్రాయుడు,దుబ్బిగాళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# టమోటా తెగుళ్ల నివారణపై ఉచిత సూచనలు..

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలోని టమోటా రైతులు పంటలకు సోకే తెగుళు ్ల వాటి నివారణ పై అప్రమత్తంగా ఉండాలని బాయిర్ కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ వినయ్ కుమార్ సూచనలు చేశారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండులో రైతులకు టమోటా పంటలకు సోకే తెగుళ్లు, సస్యరక్షణ పై వీడియో తో పాటు పలు సూచనలు సలహాలు చేశారు. టమోటా తెగుళ్ల నివారణ పై ఉచిత సూచనలకు బాయిర్ కంపెనీ మీకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బాయిర్ కంపెనీ సూపర్వైజర్ నరసింహారావు, ఫీల్డ్ ఆఫీసర్లు రమేష్ నాయక్ జ్ఞానేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు



**చిట్వేలి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చెట్వేలి మండలంచిత్వేలి మండలంలోని మార్గోపల్లి గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం మరియు రైతు సేవ కేంద్రాన్ని నిర్మించడం జరిగింది. ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ మరియు రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఈ ఆరోగ్య మరియు రైతు సేవ కేంద్రాలను ప్రారంభించారు. ఈ కేంద్రాల నిర్మాణానికి పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రూ. 17.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామస్తులకు ప్రాథమిక వైద్య సేవలు , రైతు సేవ కేంద్రం ద్వారా వ్యవసాయ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం అవసరమైన సలహాలు, మార్గదర్శకాలు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో తమ గ్రామాభివృద్ధి దిశగా ఇది ఒక పెద్ద ముందడుగు అని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లొ తెలుగుదేశం మండల యువ నాయకులు రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ నీతి వారి పల్లి సర్పంచ్ గుండయ్య యాదవ్ బాబు బురుసు సుబ్రహ్మణ్యం మండల జనసేన నాయకులు మాదాసి నరసింహ సుధీర్ రెడ్డి ఎంపీడీవో మోహన్ వ్యవసాయ ఉద్యాన వనసైక అధికారులు పంచాయ తీరాజ్ ఇంజనీర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చడమే ఆర్టీసీ ముఖ్య ఉద్దేశం

**(మొదటి పేజీ తరువాయి)**2అల్ట్రా డీలక్స్ లు, 5ఎక్స్ప్రెస్ లు, 2 పల్లె వెలుగు బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో ఏపీఎస్ ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యం అయిందన్నారు. రాబోయే రోజులలో ఏపీఎస్ఆర్టీసీని పూర్తి ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన రవాణా సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మన జీవనంలో ఆర్టీసీ బస్సు ఒక భాగమని, ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మారుమూల గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులు వెళ్లడం జరుగుతుందన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో 2000 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్లపైకి తెచ్చి ఆర్టీసీ అభివృద్ధికి మరింత కృషి చేయడం జరుగుతుంద న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ప్రాంతాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ లు ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయ మన్నారు. వచ్చే రెండు మూడు నెలల్లో మరో 300 ఆర్టీసీ నూతన బస్సులు ప్రారంభించడం జరుగు తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్టీసీ కార్మికులకు నైట్ అలవెన్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవచ్చు అని మంత్రి తెలిపారు.ప్రజల సంక్షేమం కోరే



మంచి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మంత్రి కోరారు. ఈ సందర్భంగా వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బస్సులో కల్పించిన సౌకర్యాలను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్టీసీ డిపో మేనేజర్ ధనుంజయ, రీజనల్ మేనేజర్ రాము, మదనపల్లె పీలేరు రాజంపేట డిపో మేనేజర్లు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా బ్రిలియంట్ హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు




**(మొదటి పేజీ తరువాయి)** పెంపొందించు కోవాలని సూచించారు. అంతేకాకుండా తోటి విద్యార్థులతో స్నేహపూర్వ కంగా మెలగాలని,సీనియర్ విద్యార్థులు,జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు.గత 25 సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థులు ఉన్నత స్థితిలో నిలవడానికి సహకరించిన ఉపాధ్యాయులకు,పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. అతి సాధారణ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుండడం గర్వంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ ప్రణాళికతో చదివి తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని



బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.గమ్యంవైపు ప్రయాణించేటప్పుడు అనేక అవరోధాలు ఎదురవుతాయని వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని విజయం వైపు అడుగులు వేయాలన్నారు. అంతేకాకుండా శ్రద్ధతో పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు,మదనపల్లి పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరింత కష్టపడి పనిచేసి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.మనం ఉన్నత విద్యావంతులుగా ఎదిగినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు,గౌరవం, హోదా లభిస్తుందని ఆయన వెల్లడించారు.ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఉపాధ్యాయులు ప్రదర్శించిన నృత్యం విద్యార్థుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్రమణలను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

**(మొదటి పేజీ తరువాయి)**నెంబర్లు ఎటువంటి సబ్ డివిజన్లు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు లేకపోయినా కొందరికి ఆన్లైన్ చేశారు. అయితే అదే విధంగా దాదాపు 30 ఏళ్ల నుండి తమ కాలనీకు ఆనుకుని ఉన్న ఇక్కడ తమకు భూమి కేటాయించాలని దాదాపు వందల మంది దళితులు దరఖాస్తు చేసుకునే ఉన్నారు. అయితే ఇప్పటికీ దళితులకు అయితే ఇక్కడ పట్టాలు అందలేదు కానీ కొందరి పేర్లతో ఆన్లైన్ కావడంతో వివాదం మొదలైంది. అసలు సబ్ డివిజన్ కాకుండా రికార్డుల్లో ప్రభుత్వ భూమిని చూపిస్తున్న ఈ భూమి ఎవరికి పట్టా ఇవ్వకుండానే ఎలా ఆన్లైన్లో అయ్యాయో గతంలో కాసులకు కక్కుర్తి పడిన అధికారులకే తెలియాలి. అందుకే ఎవరైనా ఈ ప్రాంతంలో సాగు చేసేందుకు ప్రయత్నిస్తే మాత్రం దళితుల అడ్డుకుంటున్నారు. మరి చూడాలి ఈ భూముల విషయంలో ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని చట్టపరంగా చర్యలు చేసుకొని న్యాయం చేయాలని పలువురు దళితులు కోరుతున్నారు.

### చట్టపరంగా వ్యవహరిస్తాం,, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసిల్దార్ శ్రీధర్ రావు

చట్ట ప్రకారమే వ్యవహరిస్తామని, గతంలో జరిగిన విషయాలు తమకు తెలియవని, ఇష్ట రాజ్యాంగం వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని, ఏవైనా అభ్యంతరాలు ఉన్న, హక్కులు ఉన్న తమతో సంప్రదించాలని, అలాకాకుండా ఎవరికి వారు ప్రభుత్వ భూములు జోక్యం చేసుకుంటే మాత్రం క్రిమినల్ కేసులు తప్పవని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం 2202 సర్వే నెంబర్లు వివాదం కొనసాగుతుందని, అతి త్వరలోనే ఈ వివాదానికి గల కారణాలను ఉన్నతాధికాలకు తెలియజేసి చట్టపరంగా వ్యవహరిస్తామని ఆయన తెలియజేశారు.

# సింహ వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులు వీరవిహారం



**(మొదటి పేజీ తరువాయి)** పాల్గొన్న భక్తులకు మహిళల చెక్కభజనలు, కోలాటాలు, కేరళ వాయిద్యాలు ఆకర్షితులను చేశాయి. వేదమంత్రాల నడుమ గ్రామోత్సవం కొనసాగింది. అడుగడుగునా భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. పురాణ గాథల్లోకి వెళితే శ్రీమహావిష్ణువు దశావతారంలో భాగంగా నరసింహ స్వామి అవతారం నాలుగవదిగా అభివర్ణిస్తుంది. ఈ అవతారానికి అర్థం సింహం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుంది. సింహబలానికి వాహన శక్తి, వేగానికి శీఘ్రశ గమన శక్తి తెలుపబడుతుంది. భక్తుడు సింహబలం అంతటి శక్తి కలిగి ఉన్నప్పుడు భగవంతుడు కరుణిస్తాడు సింహ వాహనం యొక్క అంతర్ధానం. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ నరేష్ బాబు, సూపర్నెంట్ హనుమంతయ్య, ఇన్స్పెక్టర్ నవీన్, అశేష జనవాహిని పాల్గొన్నారు.



# గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషం

- ఒక్కో సిలెండర్ పై రూ 50 పెంపు - దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు ఏపీలోనే

- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి డిమాండ్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సామాన్యుడి వంటింట్లో గ్యాస్ ధరలు మంటలుపుట్టిస్తున్నా యన్నారు. గత కొన్ని రోజులుగా వాణిజ్య సిలెండర్ ధరలను పెంచుతూ వస్తున్న ప్రభుత్వం తాజాగా గృహ వినియోగ దారులకు వాత పెట్టింద న్నారు. వంట గ్యాస్ ధరను కేంద్రం రూ 50 పెంచి పేద,సామాన్య జనం నడ్డి విడిచిందన్నారు. ఉజ్వల్ యోజన పథకం క్రింద అందచేసే సిలెండర్ పై కూడా రూ 50 భారాన్ని మోపారాన్నారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ ధరలు భారం అవుతున్నా యన్నారు.14.2 కేజీల ఎల్ పి జి గ్యాస్ సిలెండర్ ధర రూ 853 నుంచి రూ 903కు చేరిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్యుడిపై మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్టు సిలెండర్ రేటు పెంచడం భారంగా మారిందన్నారు.కూరగాయల ధరల నుంచి కిరాణా సరుకుల వరకు ధరలు పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు చాలామందికి అందడం లేద న్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్టు ప్రకటించారని, ముందుగా వినియోగ దారులు సిలిండర్ ధర ఏజెన్సీలకు చెల్లించాలని, రెండు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం సబ్సిడీ కింద వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపార న్నారు.ఈ మేరకు తొలి విడత కింద ఇప్పటివరకూ ముప్పై, నలభై శాతం మందికి సిలిండర్ రాయితీ డబ్బులు వారి ఖాతాకు జమ కాలేద న్నారు. తొలి సిలిండర్ సరఫరాకు మార్చి 31 న గడువు ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి రెండవ సిలెండర్ పంపిణీ పక్రియ మొదలైం దన్నారు. మొదటి సిలిండర్ సబ్సిడీ తమకు వర్తిస్తుందో లేదోననిమిగిలిన గ్యాస్ వినియోగ దారులు ఆందోళన చెందుతున్నార న్నారు. కేంద్రప్రభుత్వంపెంచినగ్యాస్ధరలనువెంటనే ఉపసంహరించు కోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు మనరాష్ట్రంలోనే : దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్రేట్లు మన రాష్ట్రంలోనేఅధికంగాఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో లీటర్ పెట్రోల్ ధర రూ 109.22, కర్ణాటక లో లీటర్ పెట్రోల్ ధర 102.92, తమిళనాడులోలీటర్పెట్రోల్ధరరూ101.84ఉందన్నారు. పొరుగు రాష్ట్రాలలో మనకం టేతక్కువరేట్లు వున్నాయన్నారు. అన్ని రాష్ట్రాల కన్నా డీజిల్,పెట్రోల్ ధరలు రూ 10 తగ్గి ఉండేలా చేస్తామని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో చెప్పారని, ఆ మేరకు కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# జనసేన అధినేత కుమారుడు త్వరగా కోలుకోవాలి

చెంగారి శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు



**రాజంపేట, మేజర్ న్యూస్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు శంకర్ పవన్వోచ్ కి సింగపూర్ స్కూల్ లో జరిగిన ఫైర్ ఆక్సిడెంట్ లో ఎటువంటి సమస్యలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో మృత్యుంజయునిలా బయటకు రావాలి అని రాజంపేట పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో జనకుల గోత్ర నామాలతో పూజలు చేయడం జరిగింది అని రాయలసీమ జోన్ ఎన్నికల కన్వీనర్చెంగారిశివ ప్రసాద్ తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో కొండగారి రమణ, పెద్ద బుద్ధి ప్రసాద్, నవీన్, సుబ్బు రాయల్, చేరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడు కుమారుడి ఆత్మహత్య కేసును సిబిసిఐడీకి అప్పగించాలి

- ఆత్మహత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి - మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** వాల్మీకిపురం మండలం, మూరేవాండ్లపల్లి గ్రామం,పెద్దవంకపల్లికి చెందిన స్వర్గీయ మాజీ సైనికుడు చంద్రగిరి లక్ష్మన్న కుమారుడు వెంకటాద్రి తహసీల్దార్, మరికొందరి వేధింపులతో ఆత్మహత్య చేసుకొన్నారని మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు అన్నారు.ఈ సంఘటనపై మదనపల్లె డివిజన్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వాల్మీకిపురం నందు ఈనెల 5వ తేదీ ధర్నా చేసి నిరసన తెలిపామన్నారు.దీంతో వాల్మీకిపురం సి.ఐ,ఎస్.ఐ పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి,దుర్భాషలాడి,దురుసుగా ప్రవర్తించారన్నారు. అయితే 7వ తేదీ తిరిగి పోలీసులు పోలీస్ స్టేషన్ రమ్మని,మీపై కేసు పెట్టామని చెప్పి ఖాళీ నోటీసులలో సంతకాలు చేయించుకొన్నారన్నారు.అలాగే బైండోవర్ కేసులు పెడుతున్నామని, మరికొన్న ఖాళీ నోటీసులలో సంతకాలు చేయించుకొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపిన మాజీ సైనికుల పట్ల పోలీసు అదికారులు అనుచితంగా ప్రవరించటం,బాధిత కుటుంబాన్ని బెదిరించటం క్షమించరానిదన్నారు.పోలీస్ అధికారుల పక్షపాత ధోరణి చూస్తుంటే,బాధితులకు న్యాయం జరిగే అవకాశం కనిపించటం లేదన్నారు.కావున ఆత్మహత్య కేసులో నిందితులను వెంటనే అరెస్ట్ చేయడంతోపాటు కేసు దర్యాప్తును సిబిసిఐడీకి అప్పగించాలని కోరారు.బాధిత కుటుంబానికి రూ.కోటి రూపాయలు నష్టపరిహారం,5 ఎకరాల ప్రభుత్వ భూమి, కుటుం బంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మాజీ సైనికుల పట్ల నమోదు చేసిన తప్పుడు కేసులను వెనక్కు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యను వెంటనే పరిస్కరించకపోతే ప్రజా ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు.దీనిపై బుధవారం ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల నుండి మాజీ సైనికులు సంఘాలు అధ్యక్షులు,కమిటీ సభ్యులు,స్టేట్ ప్రెసిడెంట్ తాండ్ర సాంబశివరావు,ఫౌండర్ గోవిందరావు,వైస్ ప్రెసిడెంట్ విశ్వేశ్వర్రావు,సెక్రటరీ సురెడ్డి శివకుమార్,జాయింట్ సెక్రటరీ మన్మధరావు,ట్రెజరర్ ఉమామహేశ్వరరావు,స్థానిక మదనపల్లి మిషన్ కంపోండ్ నందు బుధవారం సమావేశమై వాల్మీకిపురం సంఘటనపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

# ఎంజీపురం ఎస్సీ కాలనీలో అధికారుల పర్యటన



**రాజంపేట రూరల్, మేజర్న్యూస్ :** రాజంపేట మండలం లోని ఎంజి పురం గ్రామ పంచాయతీ పరిధి లోనీ ఎస్సీ కాలనీ లో వ్యక్తి గతంగా నిర్మించుకున్న సోక్ పిట్స్ పనులను స్వచ్ఛంద్ర కార్పొరేషన్ ఈడి పి .ఊర్మిళ దేవి , కె. సూర్య ప్రకాష్ రెడ్డి ఎం అండ్ ఇ కన్సల్టెంట్ , శివన్ నారాయణ స్టేట్ ఎంఐఎస్ మరియు పి. సందీప్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్ ఏసి వారు పరిశీలించారు. ఎంపీడీవో, వరప్రసాద్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రత్యేక విద్యుత్ అదాలత్



**రాజంపేట ,మేజర్ న్యూస్:** రాజంపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం నందు గురువారం నాడు ప్రత్యేక విద్యుత్ అదాలత్నిర్వహించబడునని ఆ శాఖ ఈ. ఈ. యన్ రాజశేఖర్ రెడ్డి మంగళవారం కార్యాలయంలో మాట్లాడుతూ ఈ విద్యుత్ అదాలతోచైర్ పర్సన్. వి శ్రీనివాసు ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి ఆర్థిక సభ్యులు: కె రామ్మోహన్ రావు సాంకేతిక సభ్యులు: ఎస్ ఎల్. అంజనీ కుమార్ మరియు స్వాతంత్ర సభ్యులు: డబ్ల్యు విజయలక్ష్మి పాల్గొంటారని అలాగే. రాజంపేట టౌన్ మరియు రాజంపేట రూరల్, పెనగలూరు, పుల్లంపేట, కోడూరు, చిట్వేలి, ఓబులవారి పల్లినందలూరు మండలాల పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు హాజరు కాగలరని కోరారు అలాగే ఈ కార్యక్రమం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు.

# గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

కాంగ్రెస్ శ్రేణులకు డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ పిలుపు




**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుకెళ్లాలని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ నూతనంగా ఎంపికైన జిల్లా మహిళా అధ్యక్షురాలు,జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,కార్యదర్శులకు పిలుపునిచ్చారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో అన్ని శాఖలకు సంబంధించి నామినేటెడ్ పదవుల నియామకపు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి బలోపేతం చేయడమే రాకుండా రాబోవు రోజుల్లో గ్రామపంచాయతీ,ఎంపీటీసీ,జడ్పిటిసి,మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజల్లో దూసుకెళ్లాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రతి గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు.రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పథకాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతనంగా ఎంపికైన వారందరూ కృషి చేయాలన్నారు.ముఖ్యంగా ప్రజలలో కాంగ్రెస్ పార్టీ పట్ల పూర్తి అవగాహన కల్పించాల న్నారు.భారత దేశంలో ఎన్నో సంస్కరణ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈరోజు వరకు ప్రజా సంక్షేమ బాటలోనే ఉందన్నారు. బిజెపి పాలనలో ప్రజలు పూర్తిగా విసిగి వేసారి పోయారన్నారు. మార్పు రావాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే అని ఆయన తెలిపారు.దేశంలోగలఏకైకసెక్యులర్పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా సుండుపల్లె మండలానికి సంబంధించిన 20 కుటుంబాలు వైసీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీ చీఫ్ సెక్రటరీ అమీర్, సీనియర్ నాయకులుసింగంరామకృ ష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలునిగర్ సుల్తానా, లీగల్ సెల్ అధ్యక్షులు తొట్లి వెంకటరమణారెడ్డి, రాయ చోటి పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్,జిల్లా ప్రధాన కార్య దర్శి ఖాదర్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ ఆలీ ఖాన్,పట్టణ మహిళా అధ్యక్షురాలువనజారెడ్డి,నూతనంగా ఎంపికకా బడిన కార్యదర్శులు,కాంగ్రెస్ కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గేటు, ఆర్చి వితరణ






**సంబేపల్లి, మేజర్‌న్యూస్ :** రాయచోటి మాజీ శాసనసభ్యులు దివంగత మండిపల్లి నాగిరెడ్డి పేరు మీదుగా ఏర్పాటు చేసిన మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సమకూర్చిన పాఠశాల ప్రవేశ ద్వారానికి గేటు, ఆర్చిని మంగళవారం ఉదయం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తన సోదరులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పాఠశాలకు అవసరమైన గేటు, ఆర్చి తమ సొంత నిధులతో సమకూరుస్తామని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటను మరిచిపోకుండా నేడు పాఠశాలకు గేటు, ఆర్చి సమకూర్చడం జరిగిందన్నారు. దీనితో పాఠశాలకు హుందాతనం ఏర్పడడంతో పాటు రక్షణ కూడా ఏర్పడిందన్నారు. అనంతరం పాఠశాలలో అమలుపరుస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించి భోజన నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి పోషకాహారాన్ని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ కష్టం అంటూ తలుపు కొడితే కులం, మతం ప్రాంతాల కతీతంగా ఆదుకునే మనస్తత్వం మండిపల్లి సోదరుల సొంతం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, పాఠశాల చైర్మన్ రెడ్డి రాణి, ఎం ఈ ఓ లు శ్రీనివాసులు, రమాదేవి, తెలుగుదేశం నాయకులు నరసారెడ్డి, నాగేశ్వర్ నాయుడు, మడితాటి రవీంద్రారెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన సందేశ కావ్యం రామాయణం



ఒంటిమిట్ట రామాలయంలో ధార్మికోపన్యాసం చేస్తున్న ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ...

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** సంస్కృతంలో ఆదికావ్యమైన రామాయణంలోని ప్రతి పాత్ర ఒక సమున్నతమైన సందేశాన్ని మానవ జాతికి అందించిందని అటువంటి అద్భుతమైన సందేశ కావ్యం రామాయణం అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్తు ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన మంగళవారం ఉదయం ఆయన “రామాయణంలోని తార, మండోదరీల మాటలు” అనే అంశంపై ధార్మికోపన్యాసం గావించారు. ఈ సందర్భంగా గంగనపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కిష్కింధకాండలో కనిపించే తార అనే పాత్రతన భర్త అయిన వాలికి సుగ్రీవుడు శ్రీరామచంద్రుల విషయంగా చెప్పిన నీతి బోధలు ఎన్నటికీ శాశ్వతంగా నిలిచి ఉంటాయన్నారు. ఆ విషయం తెలుసుకొని మనం అనుసరిం చినప్పుడే మన జీవితాలు ధన్యమవుతాయని ఆయన చెప్పారు. తార, మండోదరీలు చెప్పిన మంచి మాటలను వారి భర్తలైన వాలి, రావణాసురులు పెడచెవిన పెట్టడం ద్వారానే తమ మరణాన్ని తాము కొనితెచ్చుకున్నారని సోదాహరణంగా వివరించారు. నేటి సమాజంలో అన్నదమ్ముల మధ్య ఉండాల్సినఅనురాగాన్ని,ఉండకూడనిమాత్సర్యాన్ని ఆయాకాండలలోని పద్యాల ద్వారా వినిపించి భక్తులను ఆకట్టుకున్నారు. తమ భర్తలకు జరగబోయే ప్రమాదాన్ని ముందుగానే ఊహించి తార మండోదరీలు చెప్పిన మాటలు అందరికీ అనుసరణీయం కావాలని వాటిని ఆచరణలో ఆచరణలో చూపినప్పుడే తగిన సార్థకత లభిస్తుందని ఆయన చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్తలు ముమ్మిడి నారాయణరెడ్డి, సిద్ధ లింగారెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

పోతు గుంట రమేష్ నాయుడు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** ఒంటిమిట్ట చెరువులో జాంబవంతుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు టీటీడీ అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు తెలిపారు. ఈరోజు ఆయన ఒంటిమిట్ట రామాలయాన్ని సందర్శించి రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఒంటి మిట్టకు విచ్చేస్తున్న భక్తులకు టిటిడివారు కల్పించిన వసతులను, అన్నప్రసాదాల ను పరిశీలించి భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు మాట్లాడుతూ ఒంటిమిట్ట చెరువుకు నీటిని నింపేందుకు కోట్ల రూపాయలతో శ్రీ కోదండరామ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ఒక సంవత్సరం కూడా పూర్తిస్థాయిలో చెరువుకు నీరు నింప లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా టిటిడి అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకొని ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సమయానికి ఒంటిమిట్ట చెరువులో నీటిని పూర్తిస్థాయిలో నింపి బోటింగ్ ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాటూరి గంగిరెడ్డి బిజెపి మండల మాజీ అధ్యక్షులు బాలరాజు శివరాజు తదితరులు పాల్గొన్నారు.



# మంచి పాలన అందించే పార్టీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

- సంబేపల్లి మండలంలో ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వం పొందాలి
- టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** ప్రజలకు మంచి పరిపాలన అందించే పార్టీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి టౌన్‌నందు టిడిపి సభ్యత్వం పొందిన వారికి మంత్రి మండిపల్లి రాప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనకబడిఉందనిప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాలతోఅంచలంచెలుగా ముం దుకు దూసుకు వెళుతుందన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించే ప్రభుత్వం పది కాలాల పాటు ఉండే విధంగా ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలన్నారు. సంబేపల్లి మండలంలోప్రతిఒక్కరూ టిడిపి సభ్యత్వం పొంది పార్టీఅభివృద్ధికి మరింత కృషి చేయాలన్నారు.

# బండి రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణం, జగదాంబసెంటర్లో గత నాలుగు రోజుల క్రితం బండి రాజేష్ మృతి చెందడంతో మంత్రి బండి రాజేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండలపల్లిలో నీటి సమస్య పరిష్కారం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**సంబేపల్లి, మేజర్‌న్యూస్:** సంబేపల్లి మండలం, కొండలపల్లిలో ప్రజలకు శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం, కొండలపల్లిలో మంత్రి నూతన బోర్డర్ ను ప్రారంభించి అనంతరం మోటర్ స్విచ్ ఆన్ చేసి గ్రామానికి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా రాయచోటి నియోజక వర్గంలో ప్రజలు నీటి సమస్యతో నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిదినెలలకాలంలోనేనియోజకవర్గంలోని పలు గ్రామాలలో నూతన బోర్లు వేసి గ్రామాలకు నీ టి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాబోయేరోజులలోవెలిగల్లు ప్రాజెక్టు ద్వారా రాయచోటి నియోజకవర్గానికి శాశ్వత నీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



# వటపత్ర సాయి అలంకారంలో నీల మేఘశ్యాముని గ్రామోత్సవం

## గ్రామోత్సవంలో అడుగడుగునా భక్తుల నీరాజనాలు



**ఒంటిమిట్ట మేజర్ న్యూస్** : రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం ఉదయం నీలమేఘశ్యాముడు వటపత్ర సాయి అలంకార రూపుడై పుర ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు.. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వటపత్ర సాయి అలంకారంలో సీతాపతి ఉత్సవ విగ్రహాన్ని దేదీప్యమనంగా అలంకరించి పల్లకిపై ఆసీనులను గావించి ఏకశిలా నగరం పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. మంగళ వాయిద్యాల ,వేదమంత్రాల, చెక్క భజనల ,కోలాటాల, భక్తజన సందోహాల నడుమ జగదభి రాముని గ్రామోత్సవం ఆకాశాన్నింటింది. శ్రీరామచంద్ర ప్రభువు భక్తులతో అడుగడుగున నీరాజనాలందుకుంటూ మహిళల చెక్కభజనల కోలాటాల సయ్యాటలతో మధురాది మధురంగా జన రంజకంగా ఉత్సవం కొనసాగింది. భక్తులు రామ భజనలు చేస్తూ ముక్తకంఠంతో అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ గ్రామోత్సవం నిర్వహించారు.







యధాశక్తితో పుర ప్రజలు కళ్యాణ రామునికి టెంకాయ, తాంబూలం ,పండ్లు పలాలు ,పూల మాలలు భక్తితో సమర్పించి గ్రామోత్సవాన్ని విజయవంతం చేశారు. పురాణాల్లోకి వెళ్తే జలప్రళయం సంభవించినప్పుడు శ్రీ మహావిష్ణువు మర్రి ఆకుపై తేలి ఆడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తాడు. కుడికాలు యొక్క బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటాడు మహా విష్ణువు. అటువంటి మహెూత్తర ఘట్టాన్ని భక్తులకు గుర్తు చేస్తూ శ్రీరాముని అవతార రూపమైన శ్రీ మహా విష్ణువు వట పత్ర సాయి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించడం జరిగింది. భక్తులకు ఎల్లప్పుడూ తోడుంటానని వటపత్ర



సాయిఅలంకారంద్వారాశ్రీరాముడు భక్తులకు తెలియ జేస్తున్నాడు. ఈ సన్నివేశం అన్నమయ్య కీర్తనలో అభివర్ణిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు, ఆలయ సూపరిండెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## ప్రభుత్వ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**చిన్నమండెం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుం దని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్ర సాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేసి పేదల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం జరుగు తుందన్నారు.రాష్ట్రంలో ఎంతో మంది పేదలు సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారందరికీ ప్రభుత్వం సొంతింటి కల నెరవేర్చడం జరుగుతుంద న్నారు. హౌసింగ్ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి రూరల్ ప్రాంతంలో మూడు సెంట్లు, మున్సిపాలిటీ పరిధిలో రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి సంబంధించి నాలుగు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంద న్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అనర్హులకు పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను స్వీకరించి వారి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

# శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబెపల్లి మండలం, సంబెపల్లి చెరువు నందు మంత్రి నూతన మోటార్ ద్వారా గ్రామానికి నీటిని విడుదలచేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిమండిపల్లిరాంప్రసాద్‌రెడ్డి మాట్లాడు తూ సంబేపల్లి మండలంలో నీటి సమస్య అధికంగా ఉందని నీటి సమస్య పరిష్కారా నికి చెరువు నందు నూతన బోరు వేసి మండలానికి శాశ్వత నీటి సమస్య పరిష్కరిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరు గుతుందన్నారు,ఇప్పటికేసంబేపల్లి మండలం లో తీవ్ర నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో నూతన బోర్లు వేసి నీటి సరఫరా చేయడం జరిగిందన్నారు. మండలంలోనిప్రతి గ్రామా నికి మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో సంబేపల్లిచెరువులోబోరువేసినూతన మోటార్ బిగించి గ్రామానికి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కె.ఇ.ఆర్ క్రికెట్ అకాడమీని ప్రారంభించిన మంత్రి

## - ప్రభుత్వం క్రీడాకారులకు విద్యా, ఉద్యోగాలలో మొదటి ప్రాధాన్యత



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం రాయచోటి పట్టణంలోని గాలివీడు రింగ్ రోడ్డు సర్కిల్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన కేఈఆర్ క్రికెట్ అకాడమీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించి మంచి క్రీడా కారులుగా ఎదగాలన్నారు. ప్రస్తుత వేసవి సెలవులలో రాయచోటి పట్టణంలో కేఇఆర్ క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామ మన్నారు. ప్రతి ఒక్కరు ఈ అకాడమీ నందు క్రికెట్ లో మంచి నైపుణ్యం పొంది మంచి క్రికెట్ క్రీడాకారులుగా ఎదగాల న్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు విద్యా ఉద్యో గాలలో మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# ముస్లింల హక్కులకు భంగం కలిగించేలా వక్ఫ్ చట్ట సవరణ బిల్లు

– బీజేపీకి తొత్తులుగా మారిన టిడిపి,జనసేన,వైసిపి పార్టీలు – కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో ముస్లింల స్వేచ్ఛకు భంగం కలుగుతుందని ,బిల్లుకు రాష్ట్రంలోని తెలుగుదేశం,జనసేన,వైసిపి పార్టీలు మద్దతునిచ్చి ముస్లిం ద్రోహులుగా మిగిలిపోయారని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శించారు.విసికె పార్టీ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ హాజరై కేంద్రంలోని బీజేపీపై రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీల తీరుపై మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అన్యాయం చేసే బిల్లుకు మద్దతు ఇచ్చి ముస్లిం సమాజ ద్రోహులుగా మిగిలిపోయారని,వక్ఫ్ సవరణ చట్టం-2024 బిల్లునులోక్‌సభలోప్రవేశపెడుతున్నసమయంలో కేంద్రంలోని కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన వివిధ పార్టీల నాయకులు పలు రకాలుగా అవాస్తవాలు ప్రచారంచేస్తూ వక్ఫ్ చట్టాన్ని వక్రీకరించారని పేర్కొన్నారు. వాస్తవానికి వక్ఫ్ చట్టంలో ఒకసారి ఎవరైనా తమ ఆస్తులనుతమఇష్టానుసారంఅల్లాపేరిట,ముస్లింల సంక్షేమం కొరకు వక్ఫ్ సంస్థకు దానంగా ఇచ్చిన తరువాత తిరిగి వాటిని తీసుకునే హక్కు వారికి కూడా ఉండదని వివరించారు.వక్ఫ్ చేసే ముందే తన ఆస్తు లనుపై అంశాన్ని ధ్రువీకరించుకొని వక్ఫ్ చేస్తారని,తమ ఆస్తిని వక్ఫ్ చేసిన వారికే తిరిగి తీసుకునే హక్కు లేనప్పుడు, అటువంటి ఆస్తిని ఆక్రమించుకున్న ఆక్రమణదా రులకు ఎలా ఉంటుందని,వక్ఫ్ చట్టానికి సంబంధించిన భూవివాదాలు పరిష్కారం కొరకు ఎండోమెంట్ వారికి ఏవిధమైన చట్టాలు వర్తిస్తాయో వక్ఫ్ కు కూడా అటు వంటి చట్ట విధానాలే అమల్లో ఉన్నాయని వెల్లడిం చారు.వక్ఫ్ సవరణ చట్టం -2024 పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన సమయంలో రాష్ట్రంలోని టిడిపి, జనసేన,వైసిపి మద్దతు ఇవ్వడంబిజెపికిభయపడమేనన్నారు.ఎన్డీఏ భాగస్వామ్యమైన టిడిపి, జనసేన,ప్రతిపక్ష వైసిపి పార్టీలు మద్దతు నివ్వడం ముస్లిం సమాజానికి ద్రోహం చేసినట్టే అవుతుందన్నారు.బిజెపి బిల్లు పాస్ చేసుకోవడానికి అర్ధరాత్రి వరకు చర్చలు పెట్టి,వ్యతిరేకించే వారు లేని సమయంలో పాస్ చేసు కోవడం దారుణ మన్నారు.బిజెపికి తొత్తులుగా మారిన వారికి భవిష్యత్తులో ముస్లిం సమాజం గట్టి సమాధానం ఇస్తుందన్నారు. ఎన్ని కల ముందు ముస్లిం ఓట్లకోసంఎన్నో హామీలు ఇచ్చిన రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఆతరువాత ఇబ్బందులు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు.కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కొన్ని పార్టీలుమాత్రమేవక్ఫ్‌సవరణబిల్లు వ్యతిరేకించా యన్నారు. కేంద్రంలోని బీజేపీకి రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలకు భవిష్యత్తులో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నిగర్ సుల్తానా

– నియామకపత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా మదనపల్లి పట్టణానికి చెందిన నిగర్ సుల్తానా నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం రాయచోటిలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నిగర్ సుల్తానా మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డికి,జిల్లా అధ్యక్షుడు గాజుల భాస్కర్‌పార్టీముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లాలో మహిళ విభాగాన్ని బలోపేతం చేయడానికి ఇప్పటినుండే కష్టపడి పని చేస్తానని,కాంగ్రెస్‌పార్టీకివైభవంతీసుకురావడానికిశక్తివంచనలేకుండా పనిచేస్తానన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేసి 2029లో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఆమె స్పష్టం చేశారు.

## శ్రీరాముడిపై భక్తిని చాటుకున్న వైసిపి నేత సాంబశివ

– రూ.2.50 లక్షల విలువైన ఆభరణాలు అందజేత

**బి.కొత్తకోట మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కొండక్రింద కురవపల్లి రామాలయంలో విగ్రహాలకు అలంకరించేందుకు రూ.2.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలను బండారువారిపల్లి సర్పంచ్,జిల్లా వైఎస్‌ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు సాంబశివ మంగళవారం బహుమానంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ సంస్కృతి,సాంప్రదాయాలకు ఆలయాలు నిదర్శనమన్నారు.ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధి,నిర్మాణానికి తన వంతు సహాయ,సహకారాలు అందిస్తున్నారన్నారు. అదే స్పూర్తితో తాను రామాలయంలో విగ్రహాల అలంకరణకు బంగారు ఆభంణాలు తయారు చేయించి ఇవ్వడం జరిగిందన్నారు.స్వామివారికి ఆభరణాలు చేయించి ఇవ్వడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్‌ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



## మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోక్షోత్సవం



**పీలేరు మేజర్ న్యూస్ :** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవం ఈ నెల25 వ తేదీ వరకు జరుగుతాయి సిడిపిఓ రాజమ్మ మంగళవారం తెలిపారు. ముఖ్యంగా గర్భవతులు నమోదు చేసుకోవడము,తీసుకోవాల్సిన జాగ్రత్తలు బరువులు ఎత్తులు పౌష్టికాహారం గురించి తెలియజేయడం పుట్టిన బిడ్డకు గంటలోపే తల్లిపాలలో వివరించి చెప్పడం 6 నెలలు నుండీ 2 రెండు సంవత్సరాల వరకు పిల్లల సంరక్షణ గురించి తెలియజేయడము1) వెయ్యి రోజుల్లో సరైన పోషణ లేకపోవడం వల్ల కలిగే పర్యాయవాసాలు 2) అంటువ్యాధులు నుండి సంరక్షణ.సీడీపీఓ, సూపర్వైజర్స్ అంగన్వాడి వర్కర్స్‌కి పోషకార మొబైల్ యాప్ గురించి అవగాహన కల్పించినారు.. ఈ కార్యక్రమము పీలేరు మండలం కె.వి పల్లి మండలం మరియు కలకడ మండలంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సూపర్వైజర్స్ అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.



కేవి పల్లి మేజర్ న్యూస్ : రాబోయే 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందజేసే డా.సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్ ల మండల స్టాకు పాయింటు అయిన ఎ.పి మోడల్ స్కూల్, కే. వి పల్లెను రాష్ట్ర పరిశీలకులు డా.శ్రీ కె.పెంచలయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్టాకు పాయింటు నందు గల గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి మండల కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ప్రతి విద్యార్థి కి కిట్ అందేలా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్శన లో అన్నమయ్య జిల్లా పరిశీలకులు యు.వెంకట్రామయ్య, సమగ్ర శిక్ష జి.సి.డి. ఓ. మధుమతి ,మండల విద్యా శాఖాధికారి డి.సుబ్రమణ్యం రెడ్డి , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రెడ్డి ప్రదీప్ ,మండల విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది, సి ఆర్ పీ లు పాల్గొన్నారు.

## మిట్స్ కళాశాలలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కమ్ - వర్క్‌షాప్

– 71 పరిశోధన పత్రాలు ఎంపిక





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు రెండురోజులపాటు ఇంజినీరింగ్ మరియు పరిశోధన రంగాలలో స్థిరమైన చర్యలు మరియు నవీన ఆవిష్కరణలు (సస్టైయినబుల్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ రీసెర్చ్ అండ్ ఇంజనీరింగ్ (ఇన్ స్పైర్-2025) అనే అంశంపై అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కమ్-వర్క్‌షాపును నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సుకు ముఖ్య అతిధిగా మౌలాలి నాగూరి,సీనియర్ డేటా ఇంజనీర్,గ్జిబియా,బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ పరిశోధనలో స్థిరమైన విధానాలు,భవిష్యత్తు తరాలకు పర్యావరణ అనుకూలమైన పరిసరాల నిర్మాణంలో ఇంజినీరింగ్ పాత్రపై ప్రసంగించారు.అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ఈ సదస్సు యువ పరిశోధకులకు విద్యార్థులకు స్పూర్తిదాయకంగా ఉండడమే కాకుండా,కొత్త ఆవిష్కరణలకు వేదికగా నిలిచిందని, శాస్త్రీయ చర్చలు జరగడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే సాంకేతిక పరిజ్ఞానాల పరిచయానికి ఇది ఒక గొప్ప వేదికగా మారిందని తెలిపారు.సదస్సులో పునరుత్పత్తి శక్తివనరులు, పర్యావరణ అనుకూల నిర్మాణ సాంకేతికత,కృత్రిమ మేధస్సు ఆధారిత సస్టైనబుల్ పరిష్కారాలు,గ్రీన్ మాన్యుఫాక్చరింగ్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించబడ్డాయి.ఈ కాన్ఫరెన్స్ లో 150కిపైగా పరిశోధన పత్రాలకు సంబంధించిన దరఖాస్తులుకుగాను 71 పరిశోధన పత్రాలను సెలెక్ట్ చేయడం జరిగింది.దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పలువురు ప్రముఖ విద్యావేత్తలు,పరిశోధకులు,పరిశ్రమ నిపుణులు, విభాగాధిపతి డాక్టర్ కుసుమ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొని,స్థిరమైన పరిష్కారాల ఆవశ్యకతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# తారు రోడ్డును ప్రారంభించిన మంత్రి



**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలం, వండాడిగ్రామం, గొర్లముదివీడు క్రాస్ నుండి తూర్పుపల్లి వరకు కోటి రూపాయలతో నిర్మించిన నూతన తారు రోడ్డును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలకు 450 కోట్ల రూపాయల ఖర్చు చేసి వెలుగులు ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా చేసి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగు తుందన్నారు. ఇప్పటికే అవసరమైన గ్రామాలలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. గత 15 సంవత్సరాలుగా వైసిపి వాళ్లు ఎమ్మెల్యేగా ఉండి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి ఎటువంటి అభివృద్ధి చేయలేదని కేవలం తొమ్మిది నెలల కాలంలోనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని వంద నుంచి 150 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. త్వరగా 350 కోట్ల రూపాయలతో హంద్రీనీవా కాలువల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్డు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు మంచినీటి సదుపాయం తదితర అన్ని మౌలిక వసతులు కల్పించి రాయచోటి నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడ కూడా సిమెంట్ రోడ్లు నిర్మించలేదని దీంతో ప్రజలు నడవడానికి కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. కూటమి ప్రభుత్వం

- రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేయడంమే తమ లక్ష్యం
- 450 కోట్లతో వెలిగల్లు ప్రాజెక్టు నుంచి రాయచోటి నియోజకవర్గానికి త్రాగునీరు
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ఏర్పడిన తర్వాత మారుమూల గ్రామాలకు సైతం సిమెంటు రోడ్డు ఏర్పాటు చేసి ప్రజల క్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రికి వండాడి గ్రామ ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి, నూతన తారు రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓవైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ నూతన సభ్యుల ఎన్నిక మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఎక్కువమంది వస్తుంటారని వైద్యులు అందుబాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు చాలావరకు పేదవాళ్లు ఉంటారని, వారిని మానవత్వంతో దగ్గరికి తీసుకుని మెరుగైన ట్రీట్మెంట్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వైద్యులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. దేవుడు తర్వాత దేవుడిగా భావించే డాక్టర్లు అందరూ కూడా

- విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందే వైద్య సేవలపై ప్రజలకు మరింత నమ్మకం పెంచండి
- 23 కోట్లతో రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్‌నిర్మాణం
- కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి
- ఆసుపత్రిలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను పాటించాలి
- 20 లక్షల సిఎస్ఆర్ నిధులతో ఆర్వో ప్లాంట్ ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణం
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

పేదవారి పట్ల మానవతా దృక్పథంతో మంచి వైద్య సేవలు అందించి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గుర్తింపు తీసుకురావాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకొని కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలన్నారు. రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు 23 కోట్లతో మంజూరైన క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణాన్ని త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలకు గురైన క్షతగాత్రులకు ఇతర అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. గతంలో ప్రమాదాలకు గురైన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారని క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణం పూర్తి అయితే ఇక నుంచి ఈ ప్రాంత ప్రజలకు అటువంటి సమస్యలు ఉండవన్నారు. త్వరలో 20 లక్షల సిఎస్ఆర్ నిధులతో ఆసుపత్రిలో ఆర్వో ప్లాంట్, ఆక్సిజన్ ప్లాంట్ నిర్మించి రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరుగుతుందన్నారు. ఆసుపత్రికికాంపౌండ్‌వాల్‌నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇకనుంచి ఆసుపత్రికి ఎటువంటి నీటి సమస్య తలెత్తకుండా ప్రతిరోజు మున్సిపాలిటీ వాటర్ వచ్చే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్య కొరకు సంతకాల సేకరణ



**రాజంపేట, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయం నందు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ మాట్లాడుతూ కార్మికులం రాష్ట్ర మంత్రి మున్సిపల్ శాఖ మంత్రి కి మున్సిపల్ కార్మికులు ఆప్కాస్ రద్దు చేస్తే కార్మికులందరినీ పర్మిట్ చేయాలని ప్రజల దగ్గర నుంచి సంతకాలు సేకరించి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ నందు సంతకాలు సేకరించి మా బాధను అంత చేసుకొని మాకు న్యాయం చేస్తారని సంతకల రూపంలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తున్నాం ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి మున్సిపల్ యూనియన్ రాజంపేట నాయకులు బాలాజీ సాలమ్మ ప్రమీల రమణ పెదరు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం

– నోటి శుభ్రతపై ఆశా వర్కర్లచే అవగాహన ర్యాలీ




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం,కందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆశ వర్కర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఆశా వర్కర్లతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా దంత వైద్యనిపుణులు డాక్టర్ దుర్గాదేవి మాట్లాడుతూ నోటి పరిశుభ్రతను పాటించాలని,ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి నోరు కూడా ఒక సాధనమని,చక్కగా మాట్లాడడం,హాయిగా నవ్వడం,రుచి చూడటం,సరైన పోషకాహారాన్ని జీర్ణించుకోవడంపై నోటి ఆరోగ్యం ప్రభావం చూపుతుందని వివరించారు. మంచి బ్రష్‌తో పళ్ళు తోమడానికి ఎంపిక చేసుకోవాలని,మూడు నుంచి ఐదు నిముషాలలోపు పళ్లను తోమడం ముగించాలని,త్వరత్వరగా బ్రష్ చేయకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు ఉమాశంకర్ రెడ్డికి ఘన సన్మానం

**ములకలచెరువు, మేజర్‌న్యూస్:** ములకలచెరువు మండలంలోని వేపూరి కోట ఏంపియూపిఎస్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు నవోదయ పరీక్షలో విద్యార్థులు ప్రతిభకు కృషి చేసిన ఉపాధ్యాయుడు ఉమా శంకర్ రెడ్డి మదనపల్లి విద్యా డివిజన్ స్థాయిలో అద్భుతమైన ఫలితాలు సాధించారు. వారి నిరంతర కృషి, అంకిత భావం ఫలితంగా ఒకే పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో విజయం సాధించిన సందర్భంగా రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ మదనపల్లి డివిజన్‌లోనే ఒకేసారి ముగ్గురు విద్యార్థులను నవోదయకు పంపిన ఉపాధ్యాయుడు అని కొనియాడారు. వారి కృషిని ప్రతి ఒక్కరూ ప్రశంసించాల్సినఅవసరంఉందనిఆయనఉద్ఘాటించారు. కలకడమండల విద్యా శాఖాధికారి మునీంద్రనాయక్, ఎస్టీయూ నాయకులు ,రామకృష్ణ, అమర నాథ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రాజారెడ్డి 50 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జిల్లా అధికారుల సహాయ సహకారాలతో బ్రహ్మోత్సవాలకు ప్రస్తుత ఏర్పాట్లు



- సీతారామ కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్న భక్తులకు అన్ని మౌలిక ఏర్పాట్లు: టీటీడీ ఈవో శ్యామల రావు
- భక్తుల రద్దీకి తగ్గట్లుగా విస్తృత ఏర్పాట్లు పూర్తి:కలెక్టర్ చెరుకూరి శ్రీధర్
- సీతారామ కళ్యాణోత్సవానికి భద్రత బలగాలు, వాహన ప్రదేశాలు ఏర్పాటు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్ :** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలానగరం ఒంటిమిట్ట అత్యంత ప్రాశస్తం కలిగిన శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో ఈనెల 11వ తేదీన సాయంత్రం టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవ ఏర్పాట్లను కళ్యాణ వేదిక వద్ద ఏర్పాట్ల పరిశీలన నిమిత్తం మంగళవారం టీటీడీ ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం లు ఒంటిమిట్టకు చేరుకున్నారు. ముందుగా వారు టీటీడీ ఆధ్వర్యంలో గుత్తేదారులు కళ్యాణ వేదిక వద్ద చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు గుత్తేదారులతో మాట్లాడుతూ 11వ తేదీన సాయంత్రం సమయంలో నిర్వహించే సీతారామ కళ్యాణ ఉత్సవానికి ముఖ్యమంత్రి వస్తున్నారని అదేవిధంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు, వేల సంఖ్యలో భక్తులు తిలకించేందుకు రావచ్చు అన్న అంచనాతో



చేయాల్సిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. కళ్యాణ వేదిక వద్ద రోడ్లు ,భారీ గేట్లు, గ్యాలరీలు, పార్కింగ్ ప్రదేశాలు, ఇతర క్లీనింగులు, విద్యుత్తు అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద ఉన్న వసతి గృహంలో అధికార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ టీటీడీ ఆధ్వర్యంలో 11వ తేదీన నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి ముఖ్యమంత్రి దంపతులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు ,వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని కావున ఎక్కడ కూడా చిన్న పొరపాటు లేకుండా సమర్థవంతంగా ఎదుర్కొంటూ అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సీతారామ కళ్యాణోత్సవాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. టీటీడీ అధికారులు జిల్లా స్థాయి అధికారులు సమన్వయంగా ఒకరినొకరు స్నేహభావంతో కార్యములన్ని నిర్వర్తిస్తూ రాములోరి కళ్యాణాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇప్పటికే కళ్యాణ వేదిక వద్ద అన్ని పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. గుత్తేదారులు సమన్వయంగా పనులన్నీ పూర్తి చేస్తున్నార న్నారు. అత్యంత ప్రాధాన్యతతో సీతారామ కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నందువల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకూడదన్నారు. ఏ పొరపాటు జరిగిన టీటీడీ, ప్రభుత్వ అధికారులు అందరూ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కావున అత్యంత జాగ్రత్తగా కళ్యాణంలో ఉన్న భక్తులకు అందరికీ రక్షణ కవచంగా నిలబడా లన్నారు. శాఖల వారీగా వారికి కేటాయించిన విధులు నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా 108 వాహనాలు, అగ్నిమాపక వాహనాలు, వైద్య సిబ్బంది, ఉచిత వైద్య శిబిరాలు, వాహన నిలుపుదల ప్రదేశాలు సంబంధిత అధికారులు సక్రమంగా చూసుకోవాలన్నారు. వేసవికాలం కావడం చేత మంచినీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు ప్రతి ఒక్కరికి పంపిణీ చేయాలన్నారు., భద్రతా దళాలు ముమ్మరం చేయాలన్నారు శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, విచారణ కేంద్రాలు, క్యూలైన్లు పటిష్టంగా చూసుకోవాల న్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ కడప రాజంపేట హైవే మార్గం గుండా వెళుతున్న వాహనాలను ట్రాఫిక్ సమస్య లేకుండా సిద్ధవటం మండలం ఉప్పరపల్లె గ్రామం గుండా రవాణా సదుపాయాలను ఏర్పాటు చేస్తామని ట్రాఫిక్ విషయంలో అత్యంత పకడ్బందీగా పోలీసులు చూసుకోవాలన్నారు. వాహన ప్రదేశాల వద్ద, గ్యాలరీల వద్ద, క్యూలైన్ల వద్ద కచ్చితంగా పోలీసులను నియమిస్తామన్నారు. జిల్లా పోలీసు వ్యవస్థకు టిటిడి విజిలెన్స్ అధికారులు సహకరిస్తూ సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో





ఉంచుకొని ఎక్కడ కూడా ఏ విషయంలోనూ రాజీ పడకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రతా బలగాలను ముమ్మరం చేసి సీతారామ కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేస్తామన్నారు. అనంతరం టిటిడి ఈవో శ్యామారావు మాట్లాడుతూ టీటీడీ లోని అన్ని విభాగాలు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తూ కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఒక్కరికి గుర్తుండిపోయే విధంగా నలు దిశల వ్యాపింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కమిషనర్ మనోజ్ రెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి ధర్మారావు, టీటీడీ ఆలయ సిబ్బంది, డిఎంహెచ్ఓ నాగరాజు, డిపిఓ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక దినోత్సవం మేడేని విజయవంతం చేద్దాం

- మే 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మే 1వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే విజయవంతం చేద్దామని,మేడే పోరాట స్ఫూర్తితో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక -కార్పొరేట్ అనుకూల విధానాలపై ఉద్యమిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. మంగళవారం స్థానిక ఏఐటీ యూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆనాడు ఎనిమిది గంటల పని దినాలు కోసం పెద్దఎత్తున కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినాలను నేడు కార్మిక ఓట్లతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పనిగంటలు పెంచి కార్మిక శ్రమను దోచుకోవడమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తోందన్నారు. మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాల ద్వారా ఎండకడతామని తెలిపారు.బీజేపీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల న్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవసాయ, సహకార రంగాలను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పెద్ద కుట్రలు చేస్తుందని విమర్శించారు.కేంద్ర రంగాలైన రైల్వే,రక్షణ,విద్యుత్తు,పబ్లిక్ సర్వీస్ లను ప్రైవేటు పరం చేయాలని ఆలోచనలను రోజురోజుకు తీవ్రతం చేస్తుందన్నారు.మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా నిత్యవసర వస్తువుల పైన విధించిన జీఎస్టీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పెట్రోల్, డీజిల్, కిరోసిన్ వంట గ్యాస్ లపై ఎక్సైజ్ సుంకం కూడా తగ్గించాలని, పెంచిన పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలను తగ్గించాలని కోరారు. ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తరించి 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను అన్నమయ్య జిల్లాలో విజయవంతం చేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్,మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల,సాబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.



# రేపు 3 సచివాలయాలు ప్రారంభం : ఎంపీడీవో

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో నాగార్జున రావు తన కార్యాలయంలో మాట్లాడుతూ రేపు, 9 తేదీ మధ్యాహ్నం 2:30 రాఘవరాజపురం సచివాలయం 3:00 గంటలకు కే బుడుగుంటపల్లి సచివాలయం 4:00 గంటలకు సెట్టిగుంట సచివాల యం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ మరియు ప్రభుత్వం కుడా చైర్మన్ ముక్కా రూపానంద్ రెడ్డి తనయుడు సాయి వికాస్ రెడ్డి సచివాలయం ప్రారంభోత్సవానికి రానున్నారు.మూడు పంచాయతీల ప్రజలు నాయకులు అధికారులు పంచాయతీలు వద్ద రావాలని ఎంపీడీవో అన్నారు.



# డిప్యూటీ కలెక్టర్ రమను కోల్పోవడం జిల్లాకు తీరని లోటు



- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి - మృదు స్వభావి, నిజాయితీతో పనిచేసే రమను కోల్పోవడం బాధాకరం - జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విధుల పట్ల ఎంతో నిబద్ధత కలిగిన డిప్యూటీ కలెక్టర్ రమ ను కోల్పోవడం జిల్లాకు తీరని లోటని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్. రమ మరణం పట్ల సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ రమ ఎంతో నిబద్ధతగా విధులు నిర్వహించే వారిని అటువంటి మంచి డిప్యూటీ కలెక్టర్ ను పోగొట్టుకోవడం మన దురదృష్టం అని పేర్కొన్నారు. సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మొదటిసారిగా రమ పనిలో చూపించే నిబద్ధత గురించి చెప్పాడని ఆయన సిఫారసు ద్వారానే పీజీ ఆర్ ఎస్ కు స్పెషల్ ఆఫీసర్గా ఆమెను నియమించినట్లుగా పేర్కొన్నారు. ఆమె నియామకం తర్వాత పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారంలో అన్నమయ్య జిల్లా ఎంతో వృద్ధి సాధించిందని పేర్కొన్నారు. 2005లో ఆమె రెవెన్యూ శాఖలో చేరినప్పటి నుండి ఇప్పటివరకు ఎటువంటి రిమార్కు లేకుండా విధులను నిర్వహించడం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, ఈ సంఘటనను జీర్ణించుకోవడానికి వారి కుటుంబానికి శక్తిని ఇవ్వాలని భగవంతునికి కోరుకుంటున్నానని తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమను కోల్పోవడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. జిల్లాకు నూతనంగా సంయుక్త కలెక్టర్గా వచ్చినప్పుడు జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ కలెక్టర్ల పనితీరు గురించి విచారించి నప్పుడు అత్యుత్తమ పనితీరును కనబరిచిన వ్యక్తి రమ అని పేర్కొన్నారు. ఆమె ఎంతో మృదుస్వభావి అని ఎంతో నిజాయితీ గల అధికారి అని పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రతిరోజు ఆమెతో చర్చించే వాడినని ఆమె మంచి పనితీరు వల్లనే అన్నమయ్య జిల్లా రాష్ట్రంలో ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. అనంతరం డిఆర్ఓ మధుసూదనరావు మాట్లాడుతూ ఎంతో నిజాయితీతో పని చేసే రమను కోల్పోవడం రెవెన్యూ శాఖకు తీరని లోటుని పేర్కొన్నారు. రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ కడప జిల్లాలో ఆమెతో కలిసి రెవెన్యూ శాఖలో పనిచేసేటప్పుడు ఆమె నిబద్ధత గురించి తెలిసిందని అటువంటి అధికారిని కోల్పోవడం బాధా కరమని పేర్కొన్నారు. రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవిం చినప్పుడు మొదటిగా వెళ్లానని ఆమె చివరి క్షణాలలో సహాయం చేసేందుకు ఎంతో ప్రయత్నం చేసిన ఆమె మనకు దక్కలేదని ఆమెను కోల్పోవడం ఎంతో బాధాకర మని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆమె మరణం తర్వాత వారి కుటుంబానికి చేసిన సహాయం మరువలేనిదని పేర్కొన్నారు.అనంతరం ఎస్ఇ ఆర్ అండ్ బి సహదేవరెడ్డి, పిడి డిఆర్డిఏ సత్యనారాయణ, వ్యవసాయ శాఖజిల్లా అధికారిచంద్రనాయక్, ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

